GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టీ-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం - అక్టోబర్ 14-2023 పేజీలు : 3




# 20 అట్టపెట్టెల్లో రూ.42 కోట్లు



## దాచిన కాంట్రాక్టర్

- తెలంగాణకు తరలించేందుకు స్కెచ్
- డబ్బులు పంచి గెలవాలని చూస్తుంది -హరీష్ రావు
- అదాయ పన్ను శాఖ అధికారులు సోదాలు

**టీ మీడియా, అక్టోబర్ 13,బెంగళూరు :**

కర్ణాటకలో అదాయ పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు.. ఏక కాలంలో 12 చోట్ల ఈ దాడులు కొనసాగించారు. కర్ణాటకకు చెందిన పలువురు కాంట్రాక్టర్ల నివాసాలపై ఈ సోదాలు జరిగాయి. మొత్తం ఐదుగురు కాంట్రాక్టర్ల నివాసాలపై ఈ సోదాలు నిర్వహించారు ఐటీ అధికారులు. కాంట్రాక్టర్ల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికానాథ్ నివాసంతో పాటు పలువురు కాంట్రాక్టర్ల నివాసాలపై దాడ చేసి తనిఖీలు నిర్వహించారు. అంబికానాథ్ నివాసంలో నుండి 20 అట్టపెట్టెలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో సుమారు 42 కోట్ల రూపాయలు ఉన్నట్టు ఐటీఅధికారులు గుర్తించారు..ఇలా మొత్తం ఐదుగురు కాంట్రాక్టర్ల నివాసాల నుండి ఐటీ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్న సొమ్ము అంతా అంబికానాథ్ కు చెందిన ఒక ఫ్లాట్‌లో దాచినట్లు గుర్తించారు. ఈ ఫ్లాట్ తాళం చెవి ఐటీ అధికారులకు ఇచ్చేందుకు మొదట అంబికానాథ్ నిరాకరించాడు. ఎట్టకేల ఆ ఫ్లాట్ తెరిచిన అధికారులు నోట్ల కట్టలు ఉన్న పెట్టెలను చూసి షాక్ అయ్యారు.

### డబ్బంతా తెలంగాణకు తరలించేందుకు స్కెచ్

పట్టుబడిన ఈ డబ్బంతా తెలంగాణతో పాటు ఎన్నికలు జరుగుతున్న మిగతా రాష్ట్రాలకు తరలించేందుకు సన్నాహాలు చేసినట్లు విపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌కు 25 కోట్ల రూపాయలు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని కర్ణాటక భారతీయ జనతా పార్టీ నేత మునిరత్న ఆరోపించారు. గతంలో కర్ణాటక బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికానాథ్ ఇంటిపై ఇప్పుడు ఐటీ సోదాలు జరగడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. అప్పటి ప్రభుత్వ కాంట్రాక్టులు ఇచ్చేందుకు 40 శాతం కమిషన్ ఇవ్వాల్సిందిగా బీజేపీ నేతలు డిమాండ్ చేశారని ఆరోపిస్తూ.. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ల ఆరోపణలపై అప్పటి బీజేపీ మంత్రి మునిరత్న డిఫర్మేషన్ కేసు దాఖలు చేశారు. ఆ కేసులో అంబికానాథ్ ను అరెస్ట్ చేశారు. ఆ తరువాత బెయిల్‌పై విడుదల అయ్యారు.

### రూ.100 కోట్లు తెలంగాణకు తరలించారనుకున్నారు : బీజేపీ నేత

తాజాగా అక్టోబర్ 13న ఉదయం నుండి కర్ణాటకలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పట్టుబడుతున్న డబ్బు ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు చేసిన ఏర్పాట్లేనని కర్ణాటక బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఈ డబ్బులు పంచాలని కాంగ్రెస్ భావించిందనీ, నవంబర్ 9 లోపు 100 కోట్ల రూపాయలు తెలంగాణకు తరలించారనుకుంటున్నారని కర్ణాటక బీజేపీ నేత మునిరత్న ఆరోపించారు. ఒక మీటింగ్ దష్ట్యా హైదరాబాద్‌కు వచ్చిన ఆయన, ఐటీ సోదాలపై ఈ విధంగా స్పందించారు.

### డబ్బులు పంచి కాంగ్రెస్ గెలవాలని చూస్తుంది -హరీష్ రావు

మరోవైపు ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర మంత్రి హరీష్ రావు కూడా స్పందించారు. బెంగళూరు ఐటీ దాడుల్లో కాంగ్రెస్ డబ్బులు బయటపడ్డాయని హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణలో డబ్బులు పంచి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని హరీష్ విరుచుకుపడ్డారు. గతంలో కర్ణాటకలో 40 శాతం కమిషన్ గవర్నమెంట్ ఉందన్న ఆయన.. ప్రస్తుతం 50 శాతం కమిషన్ నడుస్తుందని ఆరోపించారు. అక్కడ కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసిన కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు డబ్బులు తరలిస్తున్నారన్నారు.

## కాంగ్రెస్ కి రాజీనామా చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**



కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తుందని, బజారులో గొడ్డును అమ్ముకున్నట్టు టికెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి భిన్నంగా వ్యక్తి స్వామ్యం నడుస్తుందని, ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేసే పరిస్థితి లేదని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి భూమి పుత్రులుగా ఉన్న వాళ్లక అవమానాలు, కొత్తగా వచ్చిన వాళ్లకు పెద్దపీట వేస్తూ పాత వాళ్లు ఉనికి కోల్పోయేలా చేస్తున్నారని పేర్కొన్నారు. కనీసం పార్టీ అంశాలు కూడా చర్చించేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ టికెట్ విషయంలో తీవ్ర అసంతప్తితో ఉన్న పొన్నాల రాజీనామా అనంతరం ఎవరికి అందుబాటులో లేకుండా పోయారు.

మిగతా 2లో

## 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి '

- పాలస్తీనా పౌరులకు ఐడిఎఫ్ ఆదేశాలు

**టీ మీడియా, అక్టోబర్ 13, జెరూసలెం :**



మిగతా 2లో

## సంఘర్షణను ఎదుర్కొంటున్నాం.. ఇది ప్రయోజనం కాదు

- ఎన్నో ఉగ్రవాద ఘటనలను భారత్ ఎదుర్కొంది
- పి-20 సమ్మిట్‌లో ప్రధాని మోడి

**టీ మీడియా, అక్టోబర్ 13, న్యూఢిల్లీ :**




" నేడు ప్రపంచం సంఘర్షణను ఎదుర్కొంటోందని.. ఇది ఎవరికి ప్రయోజనం కాదని.. ఇది శాంతి సోదరభావ సమయం " అని ప్రధాని మోడి అన్నారు. శుక్రవారం 'పార్లమెంట్-20' సమ్మిట్ జరిగింది. జి 20 దేశాల పార్లమెంట్ స్పీకర్లు, స్పీకర్లు ఇందులో పాల్గొన్నారు. శుక్రవారం ప్రారంభమైన పి-20 సమ్మిట్ లో దేశాల అధినేతలను ఉద్దేశించి ప్రధాని మోడి ప్రసంగించారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మేమే

- మంత్రి హరీశ్ రావు

**టీ మీడియా, అక్టోబర్ 13, మెదక్:**



కర్ణాటకలో అధికార కాంగ్రెస్ అక్రమంగా సంపాదించిన డబ్బును తెలంగాణకు చేరవేస్తోందని మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల్లో డబ్బు పంచి గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడారు. బెంగళూరులో జరిగిన ఐటీ దాడుల్లో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన అంబికా పతి, ఆయన భార్య అశ్వత్త ఇంట్లో రూ.52 కోట్లు పట్టుబడ్డాయన్నారు.

మిగతా 2లో

## సంపూర్ణ ఆరోగ్యంతో సీఎం కేసీఆర్

- 25 రోజుల తర్వాత జనంలోకి
- మంత్రి వేముల కుటుంబాన్ని పరామర్శ

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**



సీఎం కేసీఆర్ పూర్తిగా కోలుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో కనిపిస్తున్నారు. మూడు వారాలుగా వైరల్ ఫీవర్ ఆతర్వాత జనంలోకి వచ్చారు. దాదాపు 25 రోజుల తర్వాత ప్రజలకు కనిపించారు. పూర్తి ఆరోగ్యంతో కనిపించారు. వైరల్ ఫీవర్ నుంచి కోలుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.. అక్టోబర్ 13న మొదటిసారిగా బయటకు వచ్చారు. జ్వరం, జలుబుతో సీఎం కేసీఆర్ కొద్ది రోజులుగా విశ్రాంతిలోనే ఉన్నారు. పూర్తిగా ప్రగతి భవన్‌కే పరిమితమైన ఆయనకు.. ప్రత్యేక వైద్య బందం చికిత్స అందించింది. మూడు వారాలు వైరల్ ఫీవర్ ఆ తర్వాత చెస్ట్ ఇన్ఫెక్షన్‌తో బాధపడిన ఆయన.. ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతంగా కోలుకున్నారు.

మిగతా 2లో



## వెయిట్ తగ్గారా...పెరిగారా.? హాట్ టాపిక్‌గా చంద్రబాబు బరువు

- ఇప్పుడు 67 కేజీలు ఉన్నారన్నారు: డీఐజీ

**టీ మీడియా, అక్టోబర్ 13,అమరావతి:**


చంద్రబాబు బరువు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది!. బాబు బరువు చుట్టే ఇప్పుడు మాటల తూటాలు పేలుతున్నాయ్!. చంద్రబాబు బరువు తగ్గారని టీడీపీ అంటుంటే కాదుకాదు పెరిగారంటూ ఎదురుదాడికి దిగింది వైసీపీ. అసలు, చంద్రబాబు బరువు ఎందుకు తెరపైకి వచ్చింది?.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చుట్టే తిరుగుతున్నాయి. స్కిల్ స్కామ్ కేసు విషయంలో జైలులో ఉన్న చంద్రబాబునాయుడి ఆరోగ్య పరిస్థితిపై టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాబు ప్రాణాలకు హాని తలపెట్టాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం దగ్గర ధర్నాకు యత్నించారు తెలుగు తమ్ముళ్ళు.టీడీపీ అధినేత చంద్రబాబు భార్య భువనేశ్వరి ట్వీట్ చేయడంతో అసలు కథ మొదలైంది. చంద్రబాబు కేజీల బరువు తగ్గారని భువనేశ్వరి, బ్రహ్మణి అంటే, స్టెరాయిడ్లు ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు నారా లోకేష్. టీడీపీ నేతలు కూడా ఇలాంటి ఆరోపణలే చేశారు. హెల్త్ బులెటిన్స్‌లో సరైన సమాచారం ఇవ్వడం లేదన్నారు యనమల. చంద్రబాబు బరువు తగ్గినట్టు తమకు పక్కా సమాచారం ఉందన్నారు.దీంతో చంద్రబాబు ఆరోగ్యంపై ఎదురుదాడికి దిగింది అధికార పార్టీ వైసీపీ. బాబు బరువు తగ్గలేదు కిలో పెరిగారన్నారు సజ్జల రామకష్ణారెడ్డి. అయినా, చంద్రబాబు కోసం ఏసీ పెట్టడానికి జైలేమైనా అత్తారిల్లా అన్నారు.

మిగతా 2లో

## ట్విస్టులే ట్విస్టులు...


- నాయకుల అలకలు..
- పార్టీ పెద్దల బుజ్జగింపులు

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**




ఎన్నికలొచ్చాయంటే ఇవన్నీ మామూలే. కానీ ఈసారెందుకో అన్ని పార్టీల్లో కాస్త ఎక్కువగానే ఉన్నాయి. కాంగ్రెస్‌లో ఈ అలకలు, బుజ్జగింపులు 70 ఎంఎంలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో కోపతాపాలు, అలకలు, వేరుకుంపట్లు వెరీ కామన్. ఈసారి తెలంగాణలో అధికారంలోకొస్తామన్న నమ్మకంతో ఉన్న హస్తం పార్టీలో టికెట్ల పోటీ పెరిగింది. ఆ పోటీ చివరికి అలకలస్థాయిని దాటిపోయి.. పార్టీని షేక్ చేస్తోంది. అవమానాలు ఇంకానా.. ఇకపై సాగవు.. ఇకపై చెల్లవు అంటూ పార్టీతో నాలుగున్నర దశాబ్దాల అనుబంధాన్ని తెంచేసుకున్నారు సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య. టికెట్ వచ్చే ఛాన్స్ లేదనో, తన నియోజకవర్గం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతుల్లోకి వెళ్లిందనో పార్టీకి గుడ్‌బై చెప్పలేదు పొన్నాల. పోతూపోతూ బట్టకాల్చి కాంగ్రెస్ మొహాన వేశారు. కాంగ్రెస్ పార్టీలో కొన్నాళ్లుగా వినిపిస్తున్న బీసీ వాదాన్ని ప్రస్తావిస్తూనే టికెట్లు అమ్ముకుంటున్నారంటూ పెద్ద బాంబు పేల్చారు. కొన్నిరోజులుగా హస్తిన స్థాయిలో కాంగ్రెస్‌లో జరుగుతున్న బీసీ ఫైట్ ఈ పరిణామంతో కొత్త టర్న్ తీసుకుంది. తమ సీట్ల కోసం గాంధీభవన్ వద్ద దగ్గర ధర్నాకు సిద్ధమైన బీసీ నేతలు అధినాయకత్వం ఆగ్రహంతో వెనక్కి తగ్గారు. కానీ పొన్నాల రాజీనామాతో పార్టీలో బీసీ వర్గాలను బుజ్జగించడం, వారిని సంతప్తి పరచడం కాంగ్రెస్ నాయకత్వానికి పెద్ద సవాలే కాబోతోంది.ఇప్పటికే కాంగ్రెస్ టికెట్ల ప్రకటన ఆలస్యమైపోయింది. పొన్నాల ఎపిసోడ్‌తో ఫస్ట్ లిస్ట్ విషయంలో కాంగ్రెస్ ఒకటికి నాలుగుసార్లు ఆలోచించాల్సి వచ్చేలా ఉంది. కొత్త నేతలు చేరితే పాత నేతలు పార్టీ వీడుతున్నారు. కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే పాత నాయకత్వం అలుగుతోంది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకోగానే మేడ్చల్-మల్కాజ్‌గిరి, మెదక్ డీసీసీ అధ్యక్షులిద్దరూ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. వారిలో నందికంటి శ్రీధర్‌కి నామినేటెడ్ పోస్టు కూడా రావటంతో.. కాంగ్రెస్ లిస్ట్ వచ్చాక ఇలాంటి సీన్లు ఇంకెన్ని చూడాల్సి వస్తుందో అంతుపట్టటం లేదు. ఆదిలాబాద్‌లో ఎన్నారై నేతపై పాత నేతలు రగిలిపోతున్నారు. నాగర్ కర్నూల్ లాంటి సీట్లో సీనియర్లు కుమ్ములాడుకుంటున్నారు. కమ్మవర్గానికి కనీసం 10సీట్లు ఇవ్వాలన్న డిమాండ్‌తో అధిష్ఠానం మెడపై కత్తిపెట్టారు కొందరు కాంగ్రెస్ నేతలు. ఎంత బుజ్జగించినా ఎంతవరకు సర్దుకుపోతారో చెప్పలేమన్నట్లే ఉంది కాంగ్రెస్ సీన్. విపక్షపార్టీలకంటే చాలా ముందుగానే వ్యూహాత్మకంగా టికెట్లు ప్రకటించిన బీఆర్ఎస్‌లో కూడా కొన్నిచోట్ల అసంతప్తులు రాజుకున్నాయి. బుజ్జగింపులతో కొందరు నేతలు సర్దుకుపోతే..మరికొందరు పార్టీ వీడారు. ఇంకొందరు మంచి ఛాన్స్ వస్తే చూద్దామన్నట్లున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సీట్లు దక్కని ముగ్గురు సిట్టింగ్‌ల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. బోథ్ ఎమ్మెల్యేని బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. టికెట్లు రాకపోవటంతో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలిద్దరూ మొదట అలిగినా.. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులిచ్చి సముదాయించింది బీఆర్ఎస్ నాయకత్వం. తుమ్మల, పొంగులేటి లాంటి సీనియర్లు పార్టీ వీడిన ఖమ్మం జిల్లాలో అసంతప్తి పెరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది అధికారపార్టీ. వైరా టికెట్ మార్పుతో అక్కడ అసంతప్తి రాజుకున్నా.. పార్టీ పెద్దల జోక్యంతో పరిస్థితి చక్కబడింది. సిట్టింగ్‌లకే సీట్లు ఇవ్వటంతో అధికారపార్టీలో ఆశావహులు నిరాశపడ్డా.. మళ్లీ అధికారంలోకి వస్తే భవిష్యత్తు ఉంటుందన్న భరోసా ఇస్తోంది బీఆర్ఎస్. దీంతో సీట్లు ఖాయమనుకున్న కొందరు ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు సర్దుకుపోతున్నారు.

మిగతా 2లో



## తెలంగాణ ఎన్నికలపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్

- 18న కొండగట్టుకు రాహుల్, ప్రియాంక రాక

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం జోరందుకుంటోంది. అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్న సీఎం కేసీఆర్.. అక్టోబర్ 15 నుంచి తెలంగాణ రాష్ట్రంలో విస్తత పర్యటనలు చేపట్టేందుకు రెడీ అయిపోయారు. అటు బీజేపీ, కాంగ్రెస్ కూడా ప్రచార పర్వంపై ఫుల్ ఫోకస్ పెట్టాయి. తెలంగాణలో పార్టీ విజయమే లక్ష్యంగా.. ఆ పార్టీల జాతీయ నేతలు నేరుగా రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వచ్చే వారం తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ నెల 18న వారిద్దరూ జగిత్యాలలో పర్యటించనున్నారు. ముందుగా కొండగట్టు అంజన్నను దర్శించుకుని తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా వారి వెంట కొండగట్టు ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తర్వాత ఆ రోజు సాయంత్రం జగిత్యాలలో బహిరంగ సభలో పాల్గొంటారు. రాహుల్ గాంధీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, జగిత్యాల జిల్లా పార్టీ నేతలు తలమునకలయ్యారు. జగిత్యాలలోని కొత్త బస్టాండ్ వద్ద ఆ రోజు సాయంత్రం రాహుల్ గాంధీ రోడ్ షో నిర్వహించనున్నారు.కొండగట్టు ఆలయాన్ని 18 తేదీన మధ్యాహ్నం రాహుల్ గాంధీ దర్శించుకుంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అక్కడ పూజల అనంతరం ప్రచార రథాల(బస్‌లు) ను రాహుల్ గాంధీ ప్రారంభిస్తారని తెలిపారు.

మిగతా 2లో

# 40 చోట్ల అభ్యర్థులే లేని కాంగ్రెస్..

- 70 చోట్ల ఎలా గెలుస్తుంది..?
- బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం..
- 100 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం..
- మంత్రి కేటీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

హైదరాబాద్ : తెలంగాణలో 40 చోట్ల అభ్యర్థులే లేని కాంగ్రెస్.. 70 చోట్ల గెలుస్తామని ఆ పార్టీ నాయకులు ఎలా చెబుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. డబ్బులు ఇచ్చిన వారికే కాంగ్రెస్ టికెట్లు దక్కుతున్నాయి. కూకట్‌పల్లి సీటు కోసం రూ. 15 కోట్లు అడిగారని ఓ కాంగ్రెస్ నేత చెప్పారు. నేను చెప్పినట్టే కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోంది. ఇప్పటికే రూ. 8 కోట్లు కొడంగల్ చేరినట్టు సమాచారం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

### 100 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం..

కేసీఆర్ వంద నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారని కేటీఆర్ తెలిపారు. జీహెచ్ఎంసీ, సిరిసిల్ల, కామారెడ్డిలో నేను ప్రచారం చేస్తాను. ఎన్నికల నిర్వహణలో ఈసీ స్వతంత్రంగా పని చేస్తుందని భావిస్తున్నా. అధికారుల బదిలీలను సాధారణ బదిలీలుగానే చూస్తాం. హుజురాబాద్‌లో కూడా మేమే గెలుస్తాం. ఈటల రాజేందర్ 50 చోట్ల పోటీ చేసినా, షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

### పొన్నాల బీఆర్ఎస్‌లో చేరుతానంటే వెళ్లి ఆహ్వానిస్తా..

రాహుల్ గాంధీ లీడర్ కాదు.. రీడర్ అని కేటీఆర్ విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరుతానంటే రేపే వెళ్లి ఆహ్వానిస్తాను. త్వరలో చాలా మంది ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీ భవన్‌లో తన్నుకుంటారు. కాంగ్రెస్‌లో సీఎం పదవికి ఇద్దరి మధ్య అంగీకారం కుదిరినట్టు సమాచారం ఉందన్నారు.



### బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం..

అమిత్ షా అబద్ధాలకు హద్దే లేదని కేటీఆర్ మండిపడ్డారు. బీజేపీని వారి నాయకత్వమే సీరియస్‌గా తీసుకోవడం లేదు. బీజేపీ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం. బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుంది. బీజేపీతో స్నేహముంటే మోదీని ఎందుకు తిడుతాం. మేం ప్రతీకార రాజకీయాలు చేయడం లేదు. రేవంత్ అక్రమాలపై ఐటీ, ఈడీ సోదాలు ఎందుకు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.

### లోకేష్ ట్వీట్ బాధ కలిగించింది..

చంద్రబాబు ఆరోగ్యంపై లోకేష్ ట్వీట్ బాధ కలిగించిందని కేటీఆర్ పేర్కొన్నారు. కుమారుడిగా తండ్రి ఆరోగ్యంపై ఆందోళన ఎలా ఉంటుందో తెలుసు. కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో నాకూ ఆందోళన కలిగింది. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలనే ఇక్కడ ఆందోళనలు వద్దంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

## వెయిట్ తగ్గారా...పెరిగారా.?

- హాట్ టాపిక్‌గా చంద్రబాబు బరువు
- ఇప్పుడు 67 కేజీలు ఉన్నారన్నారు: డీఐజీ

**టీ మీడియా, అక్టోబర్ 13,అమరావతి:**

ఇంటి నుంచి తీసుకొస్తున్న ఫుడ్‌లో ఏమేం కలుపుతున్నారో ఎవరికి తెలుసు అంటూ సంచలన కామెంట్స్ చేశారు సజ్జల. మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున కూడా బాబు ఫ్యామిలీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇక మంత్రి అమర్‌నాథ్ అయితే బాబుకు ఇంటి నుంచి వస్తున్న భోజనాన్ని ముందు లోకేశ్ తినాలని అన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లి నెల రోజులు దాటిపోయింది. బాబు.. ఓ వైపు బెయిల్ కోసం.. మరోవైపుకేసును క్వాష్ చేయాలంటూ న్యాయ పోరాటం చేస్తున్నారు. అయితే ఇప్పుడు టీడీపీ నేతలు చంద్రబాబు ఆరోగ్య సమస్యపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అయితే అధికారులు, వైఎస్సార్సీపీ నేతలు మాత్రం అందులో వాస్తవం లేదని అంటున్నారు. ఇదిలావుంటే ప్రస్తుతం చంద్రబాబు స్కిన్ అలెర్జీ తో బాధ పడుతున్నారు. స్కిన్ స్పెషలిస్టులు వచ్చి పరీక్షించి మందులు ఇస్తున్నారని జైలు అధికారులు అంటున్నారు.

బాబు బరువు తగ్గారనడం అబద్దమంటున్నారు. అధికారులు. ఇంటి నుంచి చంద్రబాబుకు ఫుడ్ వస్తుందని, అలాంటప్పుడు వెయిట్ ఎలా తగ్గుతారని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబసభ్యులు ఆరోపణలు చేయడంతో కోస్తాంధ్ర జైళ్లశాఖ డీఐజీ రవికిరణ్ వివరణ ఇచ్చారు. బరువు తగ్గారన్న ఆరోపణల్లో నిజం లేదన్నారాయన. చంద్రబాబు జైలుకొచ్చినప్పుడు 66 కిలోలు ఉంటే, ఇప్పుడు 67 కేజీలు ఉన్నారన్నారు. మొత్తానికి, చంద్రబాబు బరువు ఒక్కసారిగా ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆరోపణలు, కౌంటర్లు, క్లారిఫికేషన్లతో సీన్ హీటెక్కింది. మరి, ఇది ఏ మలుపు తిరుగుతుందో చూడాలి..!

## ట్విస్టులే ట్విస్టులు..

- నాయకుల అలకలు..
- పార్టీ పెద్దల బుజ్జగింపులు

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

కల్వకుర్తి టికెట్ సిట్టింగ్‌కే ఇవ్వటంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో అక్కడి కాంగ్రెస్ అభ్యర్థి డైలమాలో పడ్డారు. ముందే టికెట్లు ప్రకటించేయటంతో బీఆర్ఎస్‌కి సామాజిక సమీకరణాలు కొంత ఇబ్బందికరంగా మారాయి. ఒక్క సీటూ ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉంది ముదిరాజ్ వర్గం. పార్టీ పెద్దలు ఎంతగా నచ్చజెప్పినా ఎన్నికల బరిలో నిలుస్తానంటున్నారు కొందరు ముదిరాజ్ నేతలు. ఓపక్క పార్టీలోని అసంతృప్తులను ఎక్కడికక్కడ బుజ్జగిస్తూనే.. కొత్తగా పార్టీలో చేరేవారికి కూడా పదవుల హామీ ఇస్తోంది బీఆర్ఎస్. కొందరికి వెంటనే పదవులిస్తూ విపక్షపార్టీలను ఆత్మరక్షణలో పడేసే వ్యూహంతో ఉంది. మిగిలిన పార్టీలతో పోలిస్తే బీజేపీలో అంతగా అసంతృప్తులు బయటపడకపోయినా లోలోపల వర్గపోరు నడుస్తోంది. ప్రధాని పర్యటనకు కూడా కొందరు ముఖ్యనేతలు దూరంగా ఉండటంతో బీజేపీ నాయకత్వం అప్రమత్తమైంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రకటించిన 14కమిటీల్లో అందరికీ ప్రాధాన్యం దక్కేలా జాగ్రత్తపడింది. కొంత కాలంగా పార్టీ అధిష్ఠానంపై గుర్రుగా ఉన్న నేతలకు ఈ కమిటీల్లో కీలక పదవులు దక్కాయి. విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలాంటి నేతలందరికీ పార్టీ పెద్దపీట వేసింది. ఎన్నికలముందు లేదులేదంటూనే రాష్ట్ర నాయకత్వాన్ని మార్చిన పార్టీ.. ముఖ్య నేతలమధ్య గ్యాప్‌ని పూడ్చే ప్రయత్నాల్లో ఉంది. నాలుగ్గోడలమధ్యే మాట్లాడి సర్దుబాటు చేస్తోంది. రామగుండం లాంటి చోట సోమారపు సత్యనారాయణలాంటి సీనియర్ పార్టీ వీడినా.. ప్రస్తుతానికైనా ఆ పార్టీలో అలకలు, అసంతృప్తులు అంతగా బయటపడలేదు. అసలే ఎన్నికల సీజన్. గీత దాటారంటే వేటు పడుద్దని హెచ్చరించే పరిస్థితి దాదాపుగా ఏ పార్టీలో కూడా లేదు. బతిమాలో బుజ్జగించో ఎవరూ చేజారకుండా చూసుకుంటున్నాయ్ అన్ని పార్టీలు.

## తెలంగాణ ఎన్నికలపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్

- 18న కొండగట్టుకు రాహుల్, ప్రియాంక రాక

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

కొండగట్టు నుంచి ప్రచారరథంలో రాహుల్ గాంధీ జగిత్యాలకు చేరుకుంటారని వివరించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నేతలు భారీ జనసమీకరణ చేపట్టనున్నారు. అక్టోబర్ 18 నుంచి 20 తేదీ వరకు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తారని తెలుస్తోంది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం తెలిసిందే. మరో నాలుగు రాష్ట్రాలతో కలిసి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపును డిసెంబరు 3న చేపట్టనున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్‌ను ఓడించి అధికార పగ్గాలు చేపట్టాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇప్పటికే ఆరు జనాకర్షక హామీలను ప్రకటించింది. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణలో పార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ ఇంకా ఖరారు చేయలేదు. వచ్చేవారం పార్టీ అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్టానం విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశించి నిరుత్సాపడే నేతలను సముదాయించే ప్రయత్నాలను ఆ పార్టీ నేతలు ఇప్పటికే మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక 1000 నామినేటెడ్ పోస్టులతో టిక్కెట్లు దక్కని వారికి న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి '

- పాలస్తీనా పౌరులకు ఐడిఎఫ్ ఆదేశాలు

**టీ మీడియా, అక్టోబర్ 13, జెరూసలెం :**

ఇజ్రాయెల్ – హమాస్ యుద్ధం మరింత తీవ్రతరమవుతోన వేళ ... ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షలమంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టాలని ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలపై ఐక్యరాజ్య సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు దారుణమైన మానవతా సంక్షోభాన్ని సఅష్టిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో గాజాలో ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్ తప్పదనే సంకేతాలు కన్పిస్తున్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా ఆపరేషన్ చేపట్టడం ఇజ్రాయెల్‌కు సవాలే..! అయినప్పటికీ ఇజ్రాయెల్ సైన్యం గ్రౌండ్ ఆపరేషన్‌కు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. "ఉత్తర గాజాలో ఉన్న పౌరులు తమ వ్యక్తిగత భద్రత కోసం తక్షణమే దక్షిణ ప్రాంతానికి తరలిపోవాలి. 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయండి. మిమ్మల్ని కవచాలుగా వాడుకోవాలని హమాస్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారు. వారి నుంచి దూరంగా వెళ్లండి. రాబోయే రోజుల్లో గాజా నగరంలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడీఎఫ్ దాడులు పెంచనుంది. అమాయక పౌరులకు ఎలాటి నష్టం కలగకూడదని మేం కోరుకుంటున్నాం" అని ఐడీఎఫ్ తమ ప్రకటనలో వెల్లడించింది. ఐరాసకు ఇజ్రాయెల్ ఈ సమాచారాన్ని అందించింది. అయితే, ఈ ఆదేశాలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. "ఇలా రీలకేషన్ జరిగితే అత్యంత దారుణమైన మానవతా సంక్షోభం నెలకొంటుంది. గాజాలో స్కూళు,, క్లినిక్‌లు నడుపుతున్న ఐరాస కేంద్రాలు, సిబ్బంది కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోండి" అని ఐరాస సూచించింది.

## కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మేమే

- మంత్రి హరీశ్ రావు

**టీ మీడియా, అక్టోబర్ 13, మెదక్:**

కర్ణాటకలో గతంలో అధికారంలో బిజెపి కాంట్రాక్టర్‌ల దగ్గర 40 శాతం కమీషన్ వసూలు చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ 50 శాతం వసూలు చేస్తోందని ఆరోపించారు. ఇలా కాంగ్రెస్ స్కాంగ్రెస్‌గా మారిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో టికెట్‌లు అమ్ముకొంటున్నట్టు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్ని నోట్ల కట్టలు పంచినా.. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో గెలిచేది బిఆర్ఎస్‌నే అని మంత్రి హరీశ్ ధీమా వ్యక్తం చేశారు.



## గురవమ్మ మృతి బాధాకరం

- బొల్లం మల్లయ్య యాదవ్

**టీ మీడియా, అక్టోబర్ 13, నడిగూడెం :**

దున్న గురవమ్మ అకాల మరణం బాధాకరమని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు దున్న వీరబాబు గారి తల్లిగారు దున్న గురవమ్మ మతిచెందగా శుక్రవారం మతురాలి పార్దేవదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బడేటి చంద్రయ్య. బోనగిరి ఉపేందర్. దున్న సుధాకర్. దాసరి శ్రీను .దున్న రవి. షేక్ జలీల్ హమ్మద్ బొల్లం శ్రీను. మేరె దనయ్య. బుడే. గంగరాజు.గుండు శ్రీను మేకల వీరబాబు.కాసాని సతీష్.కాసాని శివకష్ణ. గజ్జి అప్పారావు. నక్క సైదులు. బడుగుల వెంకటేశం, జానిమియా. ఉదయ్. మేకల వీరేశం. పాతకోట్ల రవి. తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యంతో సీఎం కేసీఆర్

- 25 రోజుల తర్వాత జనంలోకి
- మంత్రి వేముల కుటుంబాన్ని పరామర్శ

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

ఆయనకు జ్వరం తగ్గినా నీరసం తగ్గకపోవడంతో డాక్టర్ల సలహా మేరకు ఇంతకాలం రెస్ట్ తీసుకున్నారు.కొద్ది రోజుల ముందే ఆయన కోలుకున్నారు. నీరసం వల్ల బయటకు రాలేకపోయినా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తీరుతెన్నులపై ఆరా తీస్తూనే ఉన్నారు. మంత్రులు కేటీ రామారావు, హరీష్ రావులతో నిత్యం సమావేశమైన ఆయన తన ఎలక్షన్ క్యాంపెయిన్‌పై వారితో చర్చించారు. ఒంట్లో బాగోలేకపోయినా.. పార్టీని ప్రజలకు చేరువ చేసేందుకు కేటీఆర్, హరీష్‌రావులతో కలిసి ఎన్నికల కార్యాచరణ రూపొందించారు. ప్రగతి భవన్‌లో ముఖ్య నేతలతో సమావేశాలు జరిపారు కేసీఆర్. అనేక కార్యక్రమాలను ఆయన స్వయంగా రూపొందించారు. ఎన్నికల మేనిఫెస్టోకి సంబంధించి కూడా కీలక నేతలతో చర్చలు జరిపారు.

**గత నెలలోనే వైరల్ ఫీవర్‌తో అస్వస్థతకు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం తర్వాత ముఖ్యమంత్రికి వైరల్ ఫీవర్ సోకింది. అనారోగ్యం వల్ల సీఎం కేసీఆర్ బయటకు రాలేకపోయారు. అయితే తెలంగాణ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కేసీఆర్ ఎంట్రీ కోసం పార్టీ కేడర్ ఎదురుచూపులు చూస్తున్న సమయంలో తాజా సీఎం బయటకు వచ్చారు. నిజామాబాద్ జిల్లా వేల్పూరు చేరుకొని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు సీఎం కేసీఆర్. అక్టోబర్ 12న మంత్రి ప్రశాంత్ రెడ్డి తల్లి వేముల మంజుల మృతి చెందారు. దీంతో మంత్రి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపిన సీఎం.. స్వయంగా వెళ్ళి పరామర్శించారు.

**అసలేం జరిగింది..**

గత నెలలోనే కేసీఆర్‌కు వైరల్ ఫీవర్ సోకిన అనంతరం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ విషయాన్ని కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. కానీ ఆయన కోలుకుంటున్నట్లు వారికి సమాచారం ఇచ్చారు. అయితే.. వైరల్ ఫీవర్ కారణంగా సెకండ్ గ్రేడ్ చెస్ట్ ఇన్ఫెక్షన్ కూడా రావడంతో.. ఐదుగురు వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స కొనసాగింది. మూడు వారాల తర్వాత నిన్న ఆయన పూర్తి ఆరోగ్యంతో కనిపించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాలమూరు ప్రోగ్రెస్‌రిపోర్ట్‌ను కేసీఆర్‌కు అందించిన సందర్భంగా ఈ ఫొటో తీసుకున్నారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి చనిపోవడంతో.. శుక్రవారం ఆయన నిజామాబాద్ వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇక అక్టోబర్ 16 నుంచి కేసీఆర్ ఎన్నికల క్యాంపేన్‌కు సిద్ధమవుతున్నారు. నవంబర్ 9న నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

## సంఘర్షణను ఎదుర్కొంటున్నాం.. ఇది ప్రయోజనం కాదు

- ఎన్నో ఉగ్రవాద ఘటనలను భారత్ ఎదుర్కొంది
- పి-20 సమ్మిట్‌లో ప్రధాని మోడి

**టీ మీడియా, అక్టోబర్ 13, న్యూఢిల్లీ :**

ఈ శిఖరాగ్ర సమావేశం మహాకుంభ్ అని ప్రధాని మోడి అభివర్ణించారు. " మీరందరూ ఇక్కడికి రావడం శుభపరిణామం. ఈ రోజుల్లో భారతదేశంలో పండుగల సీజన్ నడుస్తోంది " అన్నారు. ప్రపంచంలో ఏ మూలన ఏం జరిగినా ఎవరూ టచ్ చేయకూడదని మోడి అన్నారు. ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూడాలని, సంఘర్షణ ఎవరికీ ప్రయోజనం కాదు అని చెప్పారు. ఇది శాంతి కాలం. అందరూ కలిసి కదలాలి.. అని అన్నారు. భారత పార్లమెంటుపై ఉగ్రదాడిని ప్రధాని మోడి గుర్తు చేశారు. ఉగ్రవాదం ప్రపంచానికి సవాల్.. ఇది ప్రపంచంలోని ఏ మూలలోనైనా జరగవచ్చునన్నారు. ఈ విషయంలో మనం కఠినంగా ఉండాలని చెప్పారు. ఉగ్రవాదం నిర్వచనం విషయంలో ఏకాభిప్రాయం లేకపోవడం బాధాకరం అని మోడి అన్నారు. నేడు ప్రపంచం సంఘర్షణను ఎదుర్కొంటోందని.. ఇది ఎవరికి ప్రయోజనం కాదని, ఇది శాంతి సోదరభావ సమయం అని ప్రపంచ దేశాలకు తెలిపారు. ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడి ప్రసంగిస్తూ ... భారత్‌లో ఉగ్రవాదులు వేలాదిమందిని చంపారని గుర్తు చేశారు. ఈ సాయంత్రం మీరు వెళ్లబోయే పార్లమెంట్‌పై 20 ఏళ్ల క్రితం ఉగ్రవాదులు దాడి చేశారని ప్రపంచ దేశాధినేతలతో చెప్పారు. ఆ సమయంలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని, ఎంపీలను బందీలుగా పట్టుకుని అంతమొందించడమే ఉగ్రవాదుల తయారీ అని, ఇలాంటి ఎన్నో ఉగ్రవాద ఘటనలను ఎదుర్కొని భారత్ ఈరోజు ఇక్కడికి చేరుకుందని ప్రధాని వివరించారు. ఉగ్రవాదం ఎక్కడ జరిగినా, ఏ కారణం చేతనైనా, ఏ రూపంలో వచ్చినా అది మానవత్వానికి విరుద్ధమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉగ్రవాదానికి సంబంధించిన మరో ప్రపంచ కోణం ఉందని, దాని వైపు తాను మీ దష్టికి తీసుకొస్తున్నానని ప్రధాని మోడి అన్నారు. ఉగ్రవాదం నిర్వచనానికి సంబంధించి ఇప్పటి వరకు ఏకాభిప్రాయం కుదరకపోవడం చాలా బాధాకరమన్నారు.

ఈ రోజు కూడా ఐక్యరాజ్యసమితిలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై అంతర్జాతీయ సమావేశం ఏకాభిప్రాయం కోసం వేచి ఉందని చెప్పారు. ప్రపంచపు ఈ వైఖరిని మానవత్వపు శత్రువులు సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరులో అంతా ఏవిధంగా కలిసి పని చేయవచ్చో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్లమెంటు ప్రతినిధులు ఆలోచించాలని ప్రధాని మోడి సూచించారు.

## గడప గడపను తడుతున్న విజ్జన్న

- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**టి మీడియా, అక్టోబర్ 13, ఓదెల :**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గ్రామ ప్రజలకు అందించి ప్రజలందరికీ ఆ పథకాలను వివరించిన, టీపీసీసీ.ఉపాధ్యక్షులు,పెద్దపల్లి మాజి శాసనసభ్యులు, చింతకుంట విజయరమణ రావు,గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న పాదయాత్రలో మడక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు జలపతి రెడ్డి, పెరవేణి పెద్ద సమ్మయ్య, నోముల కార్తిక్ రెడ్డి,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు,చింతకుంట విజయరమణరావు, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని తెలిపిన విజ్జన్న,ఈ సంధర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ..తుక్కుగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రకటించిన విధంగా చేయూత పథకం ద్వారా రూ. 4,000/- నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా ను అందిస్తాం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ను ఏర్పటు చేస్తాం,పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక గ్రామంలో పాదయాత్రగా ప్రతీ గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించడం జరిగింది అని, పెద్దపల్లి నియోజకవర్గంలో అభివద్ధి అనేది ఎక్కడి గొంగడి అక్కడే అనే విధంగా ఉందని ఎం మొహం పెట్టుకొని నియోజకవర్గంలో ఓట్లు




అడుగుతున్నావు మనోహర్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు చేసిన అభివద్ధి గురించి చెప్పుకోలేక ఓట్లు అడగలేక కేసిఆర్ పేరును అడ్డం పెట్టుకొని ఓట్లను అభ్యర్థించడం చూస్తుంటే ప్రజలందరికీ నీ అసమర్థత అర్థం అవుతుంది అని, నిన్ను %ఉ% నీ కేసిఆర్ ను పెద్దపల్లి ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. తాలు, తరుగు పేరిట రైతుల వద్ద కటింగ్ ను అరికట్టకుండా, మిల్లర్లతో కుమ్మక్కై రైతులందరిని నిలువు దోపిడి చేసిన స్థానిక ఎమ్మెల్యే దాసరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రజలు చాలా చైతన్య వంతులు వాళ్ళందరూ రాబోయే ఎన్నికల్లో కారు పార్టీనీ, స్థానిక ఎమ్మెల్యేను రాజకీయంగా బొంద పెడతారని తెలిపారు. రానన్ను రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికీ అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంది అని ఈ సంధర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాలలో ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుంది

**కుక్కల వెంకన్న**

**టి మీడియా, అక్టోబర్ 13, మఠంపల్లి :**

సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండల కేంద్రలో ఓజో ఫౌండేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అనేక గ్రామాల నుంచి వచ్చిన గ్రామ యువతతో సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి కుక్కల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. జరగబోయే ఎలక్షన్లలో పిల్లుట్ల రఘు గెలుపుకు విధి విధానాలు ఖరారు చేసుకుని ముందుకు సాగుతామని, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ పార్టీలలో ఉన్నవారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారని,, మిగతా వారికి ఆ పథకాలు అందని ద్రాక్షలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ టికెట్లు మాకే అని కొంతమంది నాయకులు పార్టీలలో పుట్టినట్లు, ప్రభుత్వం అందించే పథకలు, అభివద్ధి పనులను పార్టీలే ఇస్తున్నట్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, పార్టీలు ప్రజల స్వేచ్ఛను



కోల్పోయేలా చేసి వారి మధ్యలో గొడవలు పెడుతున్నాయి.. అది చూసి చలించిపోయి పిల్లుట్ల రఘున్న ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం చేశాడు అని, సింహం గుర్తుకు ఓటు వేసి ప్రజలు తమ అభిమాన నాయకుడు పిల్లుట్ల రఘున్నను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీలలో లేకపోయినా పేదల అభ్యున్నతి,అభివద్ధి కి గొప్పగా తోడ్పాటును అందిస్తాడని కుక్కల వెంకన్న అన్నారు..పిల్లుట్ల రఘు సింహం గుర్తుతో సింగల్ గా వస్తున్నాడని, ప్రధాన పార్టీలన్ని ఒక్కటైనా పిల్లుట్ల రఘున్న గెలుపు ఎదురులేదని, గత మూడు సంవత్సరాలుగా పిల్లుట్ల రఘున్న చేసిన సేవా కార్యక్రమాలు నియోజవర్గంలో ప్రతి ఇంటికి ప్రతి గడపకు అందాయి.. ప్రజలు కూడా ఆలోచించి మంచి మనసున్న, ఈస్థానికుడు,నిస్వార్థ సేవకుడు సింహం గుర్తుకు ఓటు వేసి పిల్లుట్ల రఘున్న ను ఎమ్మెల్యేగా గెలిపించి మోస పూరిత రాజకీయాలకు స్వస్తి చెప్పాలని అన్నారు.ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీకి ఉత్తర్వులు జారీ

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ సీపీ మినహా అన్ని పోస్టులకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పంపిన ప్యానల్ నుంచి అధికారులను ఈసీ ఎంపిక చేసింది. యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ కలెక్టర్‌గా ఆశీష్ సంగ్వాన్, రంగారెడ్డి కలెక్టర్‌గా భారతీ హెూలీకేరి, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతం, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా నియామకం అయ్యారు.


**పోలీసు కమిషనర్లు, ఎస్పీల జాబితా :**

1. అంబర్ కిషోర్ ఝా-వరంగల్ పోలీసు కమిషనర్ 2. కల్మేశ్వర్ సింగేనేవర్-నిజామాబాద్ పోలీసు కమిషనర్ 3. చెన్నూరి రూపేశ్-సంగారెడ్డి ఎస్పీ 4. సింధూ శర్మ-కామారెడ్డి ఎస్పీ 5. సంప్రీత్ సింగ్-జగిత్యాల ఎస్పీ 6. హర్షవర్ధన్-మహబూబ్‌నగర్ ఎస్పీ 7. వైభవ్ రఘునాథ్-నాగర్‌కర్నూల్ ఎస్పీ 8. రితిరాజ్ -జోగులాంబ గద్వాల్ ఎస్పీ 9. పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపతి రావ్-మహబూబాబాద్ ఎస్పీ 10. యోగేష్ గౌతమ్-నారాయణపేట ఎస్పీ 11. కిరణ్ ప్రభాకర్-భూపాలపల్లి ఎస్పీ 12. రాహుల్ హెగ్డే-సూర్యాపేట ఎస్పీ.

## ఘనంగా ఇండో అమెరికన్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా, అక్టోబర్ 13, రామగుండం :**

స్థానిక గోదావరిఖని ఎల్బీనగర్ లోని ఇండో అమెరికన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలో ప్రతిష్టించి కోలాట



నత్యాలు, బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. రంగురంగుల వస్త్రాలు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పేరం హేమలత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు తలమానికం బతుకమ్మ పండుగ అని కొనియాడారు. అన్ని రంగులు కలిస్తేనే బతుకమ్మ అని అభి వర్ణించారు. బతుకమ్మ ప్రతి ఒక్కరికి జీవితాన్ని నేర్పిస్తుంది అని తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజ ఉపయోగకులు కావాలి అని సూచించారు. ఆటపాటలతో చిన్నారుల కేరింతలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణాన్ని తలపించేలా చూపరులను ఆకట్టుకున్నది. బతుకమ్మ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సునీత, స్వప్న, లావణ్య, తిరుమల, మల్లేశ్వరి, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వారందరికీ మరోసారి దేహదారుఢ్య పరీక్షలు

- ఎస్ఐ పరీక్షలపై హైకోర్టు తీర్పు

**టీ మీడియా, అక్టోబర్ 13,అమరావతి:**
ఏపీలో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు శనివారం, ఆదివారం నిర్వహించే ఎస్ఐ పరీక్షలపై హైకోర్టు తీర్పు వెలువరించింది. ఎత్తు విషయంలో తమకు అర్హత ఉన్నప్పటికీ అన్యాయంగా తమను అనర్హతకు గురిచేశారని కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదించారు. ఎత్తు కొలిచే విషయంలో పరికరాల తప్పిదం వల్ల వేలాది మంది అభ్యర్థులు అర్హత కోల్పోవడంపై ఉన్నత న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది. 2019లో అర్హత సాధించిన అభ్యర్థులు 2023లో ఎలా అనర్హతకు గురవుతారని ధర్మాసనం ప్రశ్నించింది. అనర్హత పొందిన అభ్యర్థులందరికీ మరోసారి దేహదారుఢ్య పరీక్షలకు అనుమతించి, ఎలక్ట్రానిక్ యంత్రంతో కాకుండా మాన్యువల్‌గా పరీక్షలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థినీ అనుమతించాలని స్పష్టం చేసింది. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి సమాచారం ఇచ్చి.. ఈ ప్రక్రియ మొత్తం 3 రోజులలోపు పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.




# ఆస్ట్రేలియా ఆలౌట్.. కంగారులను చిత్తుగా ఓడించిన సౌతాఫ్రికా

**లఖ్‌నవూ:**
ప్రపంచకప్‌లో భారత్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో పరాజయం పాలైన ఆసీస్‌కు రెండో మ్యాచ్‌లోనూ షాక్ తగిలింది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ ఘోర ఓటమిని చవిచూసింది.తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి 40.5 ఓవర్లలో 177 పరుగులకే ఆసీస్ కుప్పకూలింది. దీంతో దక్షిణాఫ్రికా 134 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. ఆసీస్ బ్యాటర్లలో మార్నస్ లబుషేన్ (46) టాప్ స్కోరర్. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (7), డేవిడ్ వార్నర్ (13), వన్‌డౌన్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ (19), జోష్ ఇంగ్లిస్ (5), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (3), మార్కస్ స్టొయినిస్ (5) వరుసగా పెవిలియన్ బాటపట్టారు. దీంతో ఆసీస్ 70 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో లబుషేన్, మిచెల్ స్టార్క్ (27బీ 51 బంతుల్లో 3 ఫోర్లు) నిలకడగా ఆడి వికెట్ల పతనాన్ని ఆపారు. ఈ జోడీ ఏడో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. పాట్ కమిన్స్ (22), ఆడమ్ జంపా (11) పరుగులు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబాడ, కేశవ్ మహారాజ్ 2, షంసి 2, మార్కో జాన్సన్ 2, ఎంగిడి ఒక వికెట్ పడగొట్టారు. 312 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ మొదటి ఓవర్లు నిలకడగానే ఆడింది. తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయింది. మార్కో జాన్సన్ వేసిన ఆరో ఓవర్‌లో మిచెల్ మార్ష్ బావుమాకు క్యాచ్ ఇచ్చాడు. ఎంగిడి వేసిన తర్వాతి ఓవర్‌లో వార్నర్.. వాండర్ డసెన్‌కు చిక్కాడు. రబాడ తన వరుస ఓవర్లలో స్మిత్, ఇంగ్లిస్‌ను పెవిలియన్‌కు పంపాడు. స్మిత్ వికెట్ల ముందు దొరికిపోగా.. జోష్ ఇంగ్లిస్‌ను క్లీన్‌బౌల్డయ్యాడు. మ్యాక్స్‌వెల్.. కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్టొయినిస్.. రబాడ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ డికాక్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఈ క్రమంలో లబుషేన్ స్టార్క్‌తో జత కట్టాడు. వీరు నిలకడగా ఆడి పరుగులు రాబట్టారు. మార్కో జాన్సన్ బౌలింగ్‌లో స్టార్క్.. డికాక్‌కు క్యాచ్ ఇచ్చాడు. మహారాజ్ వేసిన తర్వాత ఓవర్‌లోనే లబుషేన్ కూడా ఔటయ్యాడు. జాన్సన్ బౌలింగ్‌లో కమిన్స్ మూడు ఫోర్లు బాదాడు. షంసి ఒకే ఓవర్‌లో కమిన్స్, హేజిల్‌వుడ్ (2)ను ఔట్ చేయడంతో ఆసీస్ ఆలౌటైంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా (సౌత్‌ఆఫ్రిక) నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. లంకపై సెంచరీ బాదిన ఓపెనర్ క్వింటన్ డికాక్ (109బీ 106 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఈ మ్యాచ్‌లోనూ శతకం సాధించాడు. ఐడెన్ మార్‌క్రమ్ (56బీ 44 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరిశాడు. తెంబా బావుమా (35బీ 55 బంతుల్లో 2 ఫోర్లు), వన్‌డౌన్ బ్యాటర్ వాండర్ డసెన్ (26బీ 30 బంతుల్లో 2 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (29బీ 27 బంతుల్లో 3 ఫోర్లు) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. ఆఖర్లో మార్కో జాన్సన్ (26బీ 22 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), డేవిడ్ మిల్లర్ (17బీ 13 బంతుల్లో) దూకుడుగా ఆడటంతో స్కోరు 300 దాటింది. ఆసీస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 2, మిచెల్ స్టార్క్ 2, హేజిల్‌వుడ్, కమిన్స్, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ పడగొట్టారు.




# గర్భవిచ్ఛిత్తి కేసులో సుప్రీం విచారణ వాయిదా

**టీ మీడియా, అక్టోబర్ 13, న్యూఢిల్లీ:**
గర్భవిచ్ఛిత్తి కేసులో సుప్రీంకోర్టు మళ్లీ సోమవారం విచారణ చేపట్టనున్నది. 26 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఓ మహిళ సుప్రీంలో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. ఆ మహిళకు చెందిన అన్ని రిపోర్టులు ఇవ్వాలని ఎయిమ్స్ వైద్యులను సుప్రీం ఇవాళ ఆదేశించింది. ఆ మహిళ పిండానికి ఎటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించాలని ఎయిమ్స్‌ను సుప్రీం కోరింది. మానసిక చికిత్స కోసం తీసుకుంటున్న డ్రగ్స్ వల్ల గర్భంలో ఉన్న పిండానికి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయో స్టడీ చేయాలని ఎయిమ్స్‌ను సుప్రీం కోరింది. ఆ మహిళ మానసిక, శారీరక రుగ్మతల గురించి విశ్లేషణ చేపట్టాలని ఎయిమ్స్ వైద్యుల్ని సుప్రీం కోరింది. పిండాన్ని రక్షించుకునేందుకు ఏదైనా ప్రత్యామ్నాయ వైద్యం ఉందో లేదో తెలుసుకోవాలని ఎయిమ్స్‌ను సుప్రీం అడిగింది. 26 వారాల ప్రెగ్నెంట్ పెట్టుకున్న అభ్యర్థన కేసులో గురువారం సీజే చంద్రచూడ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కోర్టు ఆర్డర్ ద్వారా పర్మిషన్ తీసుకుని శిశువును చంపాలనుకుంటున్నారా అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు. ఈ కేసులో శుక్రవారం మళ్లీ విచారణ చేపట్టారు. అబార్షన్ అపీల్ గురించి ఆ మహిళతో కేంద్రం తరపున లాయర్ మాట్లాడాలని సుప్రీంకోర్టు సూచించింది. సీజే నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. ఇద్దరు పిల్లల తల్లి అయిన ఆమె ఇప్పటికే డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. మానసికంగా, ఆర్థికంగా మూడవ శిశువును పెంచే స్థితిలో తాను లేనట్లు ఆమె ఆ పిటీషన్‌లో తెలిపింది.ఈ కేసులో అబార్షన్‌కు అనుమతి ఇస్తూ అక్టోబర్ 9వ తేదీన కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఎయిమ్స్ వైద్యుల బందం మాత్రం అబార్షన్‌కు నిరాకరించారు. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం బుధవారం ఈ కేసులో భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసింది. దీంతో ఆ కేసును శుక్రవారం సీజే చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం టేకప్ చేసింది.



## వేముల మంజులమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**
రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ మృతిపట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం ప్రకటించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరులో మంత్రి కుటుంబసభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంజులమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కాగా, కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంజులమ్మ హైదరాబాద్ నగరంలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మంజులమ్మ గురువారం మృతి చెందారు.



## కామ్రేడ్ గుండా మల్లేష్ కు ఘన నివాళులు




**టీ మీడియా, అక్టోబర్ 13, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకష్ణాపూర్ సిపిఐ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ మూడో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కామ్రేడ్ మల్లేష్ 1972లో పార్టీలో చేరిన గుండా మల్లేష్ వెనుదిరిగి చూడలేదు. ఉద్యమాలే ఊపిరిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన లోను ఆయన చెరగని ముద్ర వేశారు.పేదల పక్షాన భూ పోరాటాలు చేశారు. శాసనసభ పక్ష నేతగా తెలంగాణ గొంతును ఢిల్లీలో బలంగా వినిపించారు,బడుగు బలహీన వర్గాల కొరకు పేద ప్రజల కార్మిక కర్షక పక్షపాతిగా ఎన్నో కార్మిక హక్కులు, రైతు సమస్యలపై గిరిజనుల, ఆదివాసుల హక్కుల కొరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర గుండా మల్లేష్ ది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెండ్యాల కమలమ్మ ,మారపల్లి రవి, ఈరవేణ రవీందర్, మోతే రాయలింగు, రమేశ్, సత్తయ్య, రాజు, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లో నగదు పట్టుకున్న ఎస్ఐ శ్రీధర్

**టి మీడియా, అక్టోబర్ 13, ఓదెల :**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో భాగంగా తనిఖీలు చేస్తునప్పుడు జమ్మికుంట వైపు నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్న ఒక ఆటో ట్రాలీ ని ఆపి తనిఖీ చేయగా ఆటో ట్రాలీ డ్రైవర్ మొగిలి మల్లేష్ తండ్రి పేరు నర్సయ్య వయస్సు 34 ధర్మజిపల్లె గ్రామం హుజురాబాద్ మండలము వద్ద ఎలాంటి రసీదులు, పత్రాలు లేనటువంటి 2 లక్షల 50 వేల రూపాయల నగదును పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ పట్టుకొని ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది కి అప్పగించడం జరిగింది. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందువలన ప్రజలు అధిక మొత్తంలో డబ్బులను తీసుకువెళ్తున్న సమయంలో ఆ డబ్బులకు సంబంధించిన సరియైన రసీదులు తీసుకుని వెళ్లాలని కోరారు, సరైన రసీదు లేని ఎడల సిజ్ యబడుతుందని తెలియజేశారు.



# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- పరువు నష్టం కేసు కొట్టివేత



**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్**
తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. మై హోం రామేశ్వర్ రావు వేసిన పరువు నష్టం దావా కేసును హైకోర్టు కొట్టివేసింది. రేవంత్ రెడ్డిపై రూ.90 కోట్లకు మై హోం రామేశ్వర్ రావు ఈ పరువు నష్టం దావా వేశారు. కాగా, సీఎం కేసీఆర్ అండదండలతో హైటెక్ సిటీ ప్రాంతంలో మై హోం సంస్థ అక్రమాలకు పాల్పడిందని 2014లో రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణల వల్ల సంస్థ పరువు ప్రతిష్టలకు భంగం ఏర్పడిందని, అందుకు రూ.90 కోట్లు చెల్లించాలని రామేశ్వర్ రావు రేవంత్ రెడ్డికి లీగల్ నోటీసులు పంపించారు. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు కేసు నిరాధారమైనదని భావించి శుక్రవారం కొట్టివేసింది. అయితే ఈ ఆరోపణలు చేసిన సమయంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నారు.

# ఇజ్రాయేలీయుల భద్రతను కాపాడండి

- కేంద్రం హెచ్చరికలు

**టీ మీడియా, అక్టోబర్ 13, న్యూఢిల్లీ :**
ఇజ్రాయెల్-హమాస్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో అధికారులు న్యూఢిల్లీలో హై అలర్ట్‌ను ప్రకటించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన ఆందోళనలు చెలరేగనున్నాయనే ముందస్తు సమాచారంతో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికారులు ఢిల్లీలో హై అలర్ట్‌ను ప్రకటించారు. ముఖ్యంగా శుక్రవారం ప్రార్థనల నేపథ్యంలో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం, యూదుల సంస్థల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి ఇప్పటికే కేంద్రం ఆపరేషన్ అజయ్ ను ప్రారంభించింది. మొదటి విమానంలో 212 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీకి చేరుకున్నారు. దేశంలో నివసిస్తున్న ఇజ్రాయెలీయుల భద్రతను కాపాడాల్సిందిగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయెల్ పర్యాటకులకు, దౌత్యవేత్తలు సహా సిబ్బందికి భద్రత పెంచాలని కోరింది. అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ సహా పలు దేశాలు ఇప్పటికే యూదుల భద్రతకు హామీ ఇస్తూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. భారత్ కూడా ఈ మేరకు చర్యలు చేపట్టింది.




## ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు

- మంత్రి తలసాని



**టీ మీడియా, అక్టోబర్ 13, హైదరాబాద్ :**
ఎన్నికల నిబంధనల పేరుతో అధికారులు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పులేదు. కానీ, నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణ కారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడి వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధనల వంకతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వ్యాపారులు ఎంతో ఆందోళన, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయకుండా వ్యవహరించాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ కోరారు.

## రోడ్లు, మురికి కాలువలు శుభ్రంగా ఉండాలి

- ప్రభాకర్ రావు

**టీ మీడియా, అక్టోబర్ 13, జన్నారం:**
రోడ్లు, మురికి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని హాస్టల్ తండా గ్రామములో ఆకస్మికంగా పర్యటించి గ్రామపంచాయతి పనితీరును పరిశీలించారు. గ్రామంలో సంపూర్ణ పారిశుద్ధ్యం జరిగేలా చూడాలని, తడి చెత్త,పొడి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహణ జరపాలని,తడి చెత్త ద్వారా ఎరువు తయారీ చెయ్యాలని సూచించారు. స్మశానవాటికలో వాటి నిర్వహణ నిమిత్తం అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లు,డ్రైన్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని అవెన్యూ ప్లాంటేషన్ సరిగా నిర్వహించి అన్ని లోకేషన్లలో 100 శాతం మొక్కలు బతికేల తగు చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. గ్రామ పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశిస్తూ, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బనావత్ జయశ్రీ , పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎన్నికల నిబంధనలు పాటించాలి

- ఎస్సై ఎం. ఏడుకొండలు

**టీ మీడియా, అక్టోబర్ 13, నడిగూడెం :**
ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై ఎం ఏడుకొండలు అన్నారు. శుక్రవారం తమ కా ర్యా ల య ం లో పా త్రి కే య ు ల తో మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు తీసుకెళ్తే నగదు స్వాధీనం చేసుకుంటామని ఎస్సై ఏడుకొండలు తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రతి ఒక్క వెహికల్ ని తనిఖీ చేస్తామని తెలిపారు.





## తీర్పులో కులమతాల ప్రస్తావన ఉండకూడదు : సుప్రీం

**టీ మీడియా, అక్టోబర్ 13, న్యూఢిల్లీ :**
కోర్టు తీర్పుల్లో కులమతాల ప్రస్తావనే ఉండకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఐదు సంవత్సరాల బాలికపై లైంగిక దాడి చేసిన గౌతమ్ అనే వ్యక్తికి విధించిన శిక్షను తగ్గిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాజస్థాన్ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసింది. దీనిని విచారించిన సందర్భంగా న్యాయమూర్తులు అభరు ఎస్ ఓకా, పంకజ్ మిథల్‌తో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్య చేసింది. ట్రయల్ కోర్టు, రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుల్లో నేరస్తుడి కులాన్ని ఎందుకు ప్రస్తావించారని ధర్మాసనం ప్రశ్నించింది. ఏదైనా కేసును విచారించేటప్పుడు నిందితుడు ఏ కులానికి లేదా ఏ మతానికి చెందినవాడన్న విషయాన్ని కోర్టు పట్టించుకోదని తెలిపింది. అలాంటప్పుడు ఈ కేసులో నిందితుడి కులాన్ని ఎందుకు ప్రస్తావించారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. తీర్పు ఇచ్చిన తర్వాత టైటిల్ నుండి కులాన్ని తొలగించేలా తీర్పులో సవరణలు చేస్తామని తెలిపింది. నిందితుడికి ట్రయల్ కోర్టు జీవిత ఖైదు విధించగా దానిని హైకోర్టు 12 సంవత్సరాలకు తగ్గించింది. నిందితుడి వయసు తక్కువగా ఉండడం, పేద ఎస్సీ కులానికి చెందినవాడు కావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. పైగా నిందితుడు 2014 మే నుంచి జైలులోనే ఉన్నాడన్న విషయాన్నీ గమనంలోకి తీసుకుంది. ఇలాంటి కేసుల్లో దాక్షిణ్యం చూపడానికి నిందితుడి కులం కారణం కాకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

**టీ మీడియా, అక్టోబర్ 13, అమరావతి :**
అంగళ్లు ఘటనకు సంబంధించి చంద్రబాబుకు ముందస్తు బెయిల్‌ను హైకోర్టును మంజూరు చేసింది. అంగళ్లు కేసుకు సంబంధించి అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. రూ. లక్ష పూచీకత్తు సమర్పించాలని కోర్టు పేర్కొంది. సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లిన సందర్భంగా అంగళ్లు కూడలి వద్ద చోటు చేసుకున్న ఘటనలో తెదేపా నేతలతోపాటు ఆ పార్టీ అధినేత చంద్రబాబుపై పోలీసులు ఈ ఏడాది ఆగస్టు 8న కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. గత గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు తన వాదనలను వినిపించి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసి.. బెయిల్‌ను మంజూరు చేస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది.



## చంద్రబాబుకు హాని జరిగితే జగన్‌దే బాధ్యత

- లోకేశ్ ట్వీట్

**టీ మీడియా, అక్టోబర్ 13, అమరావతి:**
రాజమహేంద్రవరం జైలులో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై స్టెరాయిడ్లు ప్రయోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వ వైద్యులు, జైలు యంత్రాంగం వాస్తవాలు దాస్తున్నారని మండిపడ్డారు. 'చంద్రబాబుకు ఏదైనా హాని జరిగితే జగన్‌దే బాధ్యత. చంద్రబాబు ప్రాణాల పట్ల దురుద్దేశంతో కుట్రలు పన్నారు. తగినంత భద్రత లేక చంద్రబాబు ఎంతో ప్రమాదంలో ఉన్నారు. జైలులో చంద్రబాబు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దోమలు, కలుషిత నీటితో ఇబ్బంది పడుతున్నారు. ఇన్‌ఫెక్షన్, అలర్జీతో బాధపడుతున్నారు' అని లోకేశ్ ట్వీట్ చేశారు. జైలులో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని నారా బ్రాహ్మణి ఆందోళన వ్యక్తం చేశారు. 'ఆయనను అపరిశుభ్రమైన జైలులో నిర్బంధించడం హృదయవిదారకం. ఆయన ఆరోగ్యంపై అపరిశుభ్రత తీవ్ర ప్రభావం చూపుతోంది. చంద్రబాబు ఆరోగ్యంపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు సకాలంలో వైద్యం అందట్లేదు. తక్షణ వైద్య సహాయం అవసరం' అని అన్నారు. 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో సిఎం జగన్ చెలగాటమాడుతున్నారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబుకి 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందిపెట్టడమే కాకుండా ఆయన్ను అనారోగ్యంపాలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తక్షణమే ఆయనకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై టిడిపి నేతలు రాజమహేంద్రవరంలో జైలుభరో కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు.



## సీపీగా కమలేశ్వర్ నియామకం

**టీ మీడియా, అక్టోబర్ 13,కంటేశ్వర్ :**
తెలంగాణాలో ఎన్నికలు ఈ సారి రసవత్తరంగా మారనున్నాయి. నిజామాబాదు ఇటీవల నిజామాబాద్ సీపీగా వచ్చిన సత్యనారాయణను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కమలేశ్వర్ ను ఎన్నికల సంఘం నియమించింది. గతంలో వివిధ ప్రాంతాలు పనిచేసిన ఆయన ముక్కుసూటిగా వ్యవహరిస్తూ వత్తిలో విధులపట్ల కఠినంగా వ్యవహరిస్తూ సామాన్యులకు న్యాయం జరిగేలా చూస్తారని వినికిడి ఉంది. నిజామాబాద్ సీపీగా కమలేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఈసీ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2012 బ్యాచ్ కు చెందిన కమలేశ్వర్ ప్రస్తుతం హైదరాబాద్ సీసీఎస్ డీసీపీగా పని చేస్తున్నారు. అయితే ఈయన భార్య కూడా ఎస్పీ గా తెలంగాణలో ఓ జిల్లాకు పనిచేయడం విశేషం.. ఈయన భార్య రోహిణీ ప్రియదర్శిని మెదక్ ఎస్పీగా ఉన్నారు. ఇందులో ఇద్దరు కూడా తమ విధులలో నిక్కచ్చి గా ఉంటారని సమాచారం.



## ఆ ఫోటోలు, వీడియోలు వద్దు

- మణిపూర్ రాష్ట్ర సర్కారు ఆదేశం

**టీ మీడియా, అక్టోబర్ 13, ఇంఫాల్ :**
మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక చిత్రాలు, వీడియోలపై మణిపూర్ ప్రభుత్వం నిషేధం విధించింది. చిత్రాలు, వీడియోలు ఎవరైనా ప్రసారం చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. ఒక వ్యక్తి మృతదేహాన్ని కందకంలో కాల్చినట్టు చూపించే వీడియో సోషల్ మీడియాలో వెలువడిన మూడు రోజుల తర్వాత రాష్ట్ర హోం శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది మే 4వ తేదీకి సంబంధించిన వీడియో అని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి ఫోటోలు, వీడియోలు ఆందోళనకారుల గుంపులను సమీకరించగలవనీ, దీంతో శాంతిభద్రతల ఆందోళనలు తీవ్రతరం అవుతాయని ప్రభుత్వం తెలిపింది. సాధారణ స్థితిని తీసుకురావడానికి ఇటువంటి విషయాలను నిరోధించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. హింస, ద్వేషాన్ని ప్రేరేపించడానికి ఎవరైనా సాంకేతికతను దుర్వినియోగం చేస్తే సమాచార సాంకేతిక చట్టం, భారతీయ శిక్షాస్మృతిలోని సంబంధిత నిబంధనల ప్రకారం తగిన విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం శాఖ వివరించింది. మే ప్రారంభంలో మణిపూర్‌లో వివాదం చెలరేగినప్పటి నుంచి హింసకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. జులై 19న ఇద్దరు కుకీ మహిళలను ఒక గుంపు నగంగా ఊరేగించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహజ్వాలలకు దారి తీసిన విషయం విదితమే. మే 4న మహిళలపై దాడి జరగగా.. మే 18న కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన తర్వాతే ఈ కేసులో తొమ్మిది మందిని అరెస్ట్ చేయటం గమనార్హం.

